---

పల్లవి: ఎవ్వరు ఎవ్వరు వీరు ఎవ్వరు ఎవరికీ వరుసకు ఏమవరు

అయినా అందరి బంధువులు జయహో జనత

ఒక్కరు కాదు ఏడుగురు దేవుడు పంపిన సైనికులు

సాయం చేసే సాయుధులు జయహో జనత

వేనుకడుగైపోరు మనకెందుకు అనుకోరు

జగమంత మనదే పరివారం అంటారు

ప్రాణం పోతున్నా ప్రమాదం అనుకోరు

పరులకు వెలుగిచ్చే ధ్యేయంగా పుట్టారు \పల్లవి\

హో ఆపదలో నిట్టూర్పు అది చాల్లే వీరికి పిలుపు

దూసుకు పోతారు దుర్మార్గం నిలిపేలా

ఎక్కడి కక్కడ తీర్పు వీరందిచ్చే ఓదార్పు

తోడై ఉంటారు తోబుట్టిన బంధంలా

మనసే చట్టంగా ప్రతి మనిషికి చుట్టంగా

మేమున్నామంటూ

కన్నీళ్ళలో నవ్వులు పూయిస్తూ\పల్లవి\

హ్మం...ధర్మం గెలువని చోట తప్పదు కత్తుల వేట

తప్పు వోప్పేదో సంహారం తరువాత

రణమున భగవద్గీత చదివింది మన గత చరిత

రాకాసి మూకలతో బ్రతికే హక్కే లేదంట

ఎవరో వస్తారు మనకేదో చేస్తారు

అని వచ్చే వేదనకు జవాబే ఈ జనతా \పల్లవి\

www.telugulyrics.org